VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.


విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 29-10-2023 సంపుటి : 06 సంచిక : 54 పేజీలు : 8 వెల : రూ 3-00

# రాష్ట్ర ఉత్సవంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

## ఘనంగా జరపాలని జగన్ సర్కార్ ఆదేశాలు



తాడేపల్లిగూడెం 28 ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర అవత రణ దినోత్సవాన్ని అత్యంత ఘనం గా జరపాలని జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం నిర్ణ యించింది. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వ హించలేదు. రాష్ట్ర విభజన అమల్లోకి వచ్చిన అపాయింట్ డే అయిన జూన్2 ను రాష్ట్ర అవతరణ దినోత్స వం కాకుండా నవ నిర్మాణ దీక్ష చేపట్టేవారు. రాష్ట్ర విభజనకు వ్యతిరే కంగా విజయవాడ బెంజి సర్కిల్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నవ నిర్మా ణదీక్షలు చేపట్టింది. అయితే 2019 లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅవతరణ దినో త్సవాన్ని అధికారికంగా ప్రకటించిం ది. తెలంగాణ ఏపీలో కలవక ముం దు ఉ న్నప్పటి అవతరణ దినోత్సవం రోజు నవంబర్ ఒకటో తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది సీఎంవో, రాజ్ భవన్‌తో పాటు అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు.నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని జగన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ఉత్సవంగా అత్యంత వైభవంగా జరపాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు సాధారణ పరిపాలన శాఖ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొనున్నారు. రాజ్‌భవన్‌లో జరిగేవేడుకల్లోగవర్నర్ పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణదినోత్సవంరోజునఉదయం10గంటలకు ముఖ్య మంత్రిజగన్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తారు.తెలుగు సంస్కృతిని ప్రతిబింభించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కూడా రాష్ట్ర అవతరణ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు ఆయా జిల్లాలోని అధికార యంత్రాంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు మృతి



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కేశవ శర్మ మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకునిగా ఆయనపలు సేవలు అందించారు. సంఘ అభివృద్ధికి పాటు పడ్డారు. శనివారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి బ్రాహ్మణ సంఘం నాయకులు నివాలులర్పించారు. దక్షిణా మూర్తి,నాగమోహన్రావు, కృష్ణమూర్తి , పతంజలి శ్రీనివాసరావు, సుబ్బారావు ,ప్రసాదరావు తదితరులు అంతక్రియల్లో పాల్గొన్నారు.

## ఘనంగా రామాయణం సృష్టికర్త శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు





కందుకూరు గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కోసిగి, అక్టోబర్ 28 (విభారె న్యూస్) కోసిగి మండలం కందుకూరు గ్రామంలో హాల్వి పీఠాధిపతి శ్రీ అభినవ మహాంతేష్ స్వామి చేతుల మీదుగా నూతన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ పి మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రము కోసిగిలో రామాయణం సృష్టికర్త,ఆదికవి,వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి సోదరుల మధ్యన ఘనంగా నిర్వహించారు. కోసిగి మండల ఇంచార్జ్ పి మురళీమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వాల్మీకి చిత్రపటంతో ఉరేగింపుగా వాల్మీకి సర్కిల్ కు చేరుకొని శ్రీవాల్మీకిమహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంపూలమాలలువేసి,ఆయనచూపినమార్గంలో మనమందరం నడవాలని మురళీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్లు,యంపీటీసిలు,కార్యకర్తలు,అభిమానులు,వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## గొడవలకు దూరంగా ఉండాలి -డీఎస్ పి సీతారామయ్య



మంత్రాలయం ,అక్టోబర్,28,( విభారే న్యూస్ ):జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో ఫ్యాక్షన్ గ్రామమైన మండలంలోని బూదూరు గ్రామస్థుల తో సమావేశం నిర్వహించి ఆన్ లైన్ లో జరుగుతున్న మోసాల పట్ల, బాల్య వివాహాలు చేయకూడదని, గ్రామాల్లో గొడవలు పడకుండా అందరూ కలిసి కట్టుగా జీవించాలని, గ్రామంలో ప్రజలు పంట పొలాలకు వెళ్లిన సమయంలో ఎవ్వరైనా అనుమానంగా కన్పిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈయన వెంట ఎస్ ఐ వేణుగోపాల్ రాజు తదితరులు ఉన్నారు.

## భారత జాతీయతకే తీరని అవమానం..సిగ్గుగా ఉంది: ప్రియాంక గాంధీ ధ్వజం



ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై ఐక్యరాజ్యసమితి తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాగ్ర్భాంతి వ్యక్తం చేశారు.సత్యం, అహింస అనే ధర్మాలకు ప్రతీక అయిన భారత దేశం దీనికి దూరంగా ఉండటం సిగ్గు చేటు అంటూ మోదీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆమె శనివారం ట్విటర్ ద్వారా ఒక ప్రకటనను పోస్ట్ చేశారు.అహింస, సత్యం అనే సిద్దాంతాల పునాదుల మీదే మన దేశం ఆవిష్కృతమైంది. ఈ సిద్ధాంతాల కోసమే స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. దేశానికి స్వేచ్ఛని ప్రసాదించారు. మన జాతీయతకు నిదర్శనమైన ఈ సూత్రాలకోసం జీవితమంతా నిలబడిన దేశానికి భిన్నంగా మోదీ సర్కార్ వ్యవహరించిందంటూ ట్వీట్ చేశారు. పాలస్తీనాలో వేలాది మంది పురుషులు మహిళలు, పిల్లలను హత మార్చడాన్ని మౌనంగా చూస్తూ ఉండటం భారత దేశ మూల సూత్రాలకే విరుద్ధమని మండిపడ్డారు. కంటికి కన్ను అనే విధానం మొత్తం ప్రపంచాన్ని అంధత్వంలోని నెట్టేస్తుందన్న గాంధీజీ కోట్‌ను తన ప్రకటనకు ప్రియాంక జోడించారు.కాగా ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజా స్ట్రిప్‌లో బాధితులకు ఎలాంటి అవరోధం లేకుండా సహాయ కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించిన 'మానవతావాద సంధి' తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై ఆకస్మిక దాడి చేసిన ఉగ్రవాద సంస్థ హమాస్ పేరును ఈ తీర్మానంలో ప్రస్తావించకపోవడమే ఇందుకు కారణమని భారత్ స్పష్టం చేసింది.

## హారన్ కొడితే హత్యాయత్నం చేస్తారా : నారా లోకేశ్



అమరావతి,అక్టోబర్28 : వైసీపీ అధినేత, సీఎం జగన్మోహన్ రెడ్డి తన అవినీతి దందాలకు అడ్డొస్తున్నారని సొంత బాబాయ్ వివేకను వేసేస్తే, ఆయన సైకో ఫ్యాన్స్ హారన్ కొట్టా రని ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయి లో మండిపడ్డారు. శనివారం ఉద యం ఆయన అమరావతిలో మీడి యాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా, కావలిలో రోడ్డుపై అడ్డంగా ఉన్న బైక్ తీయాలని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బీఆర్ సింగ్ హారన్ కొట్టడమే నేరమైంద న్నారు. నడిరోడ్డుపై పట్టపగలు వైసీపీ నేతలు గూండాల కంటే ఘోరంగా దాడి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ సైకో జగన్ ఫ్యాక్షన్ ప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. సైకో జగన్ పోతేనే, ఇలాంటి పిల్ల సైకో గ్యాంగులన్నీ పోతాయని, రాష్ట్రానికి పట్టిన పీడ విరగడవుతుందని లోకేష్ అన్నారు. నెల్లూరు జిల్లా, కావలిలో దారుణం చోటుచేసుకుంది. నెల్లూరు జిల్లాలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి. రౌడీమూకలు పెట్రేగిపోతున్నాయి. బైకు అడ్డంగా ఉండగా హారన్ మోగించారని ఆర్టీసీ డ్రైవర్లపై మూకుమ్మడిగా దాడి చేసి, హత్యాయత్నం చేశారు. జాతీయ రహదారి నడిరోడ్డులో బస్సును కారుతో అడ్డగించి దాష్టీకం ప్రదర్శించారు. ఆర్టీసీ డ్రైవర్ బీఆర్ సింగ్‌ని రోడ్డుపై పడేసి కాళ్లతో తన్నుతూ రౌడీలు రెచ్చిపోయారు. 0అడ్డొచ్చిన వారిని, వీడియోలు తీయబోయిన వారిపైనా దాడి చేసి.. చంపి పాతిపెడతామంటూ హెచ్చరించారు. ఎవరొస్తారంటూ తీవ్రస్థాయిలో దుర్భాషలాడారు. ఈ ఘటనలో దేవరకొండ సుధీర్‌తో పాటు పది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల అరెస్టులో జాప్యం జరిగింది. దాడి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## అభివృద్ధి చేస్తే అక్రమ కేసులా.... భూమా కిషోర్ రెడ్డి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్ :- ప్రజలకు అభివృద్ధి చేస్తే అక్రమ కేసులా ఆళ్లగడ్డ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఇప్పుడున్న ఎమ్మెల్యే అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదని ఆళ్లగడ్డ నియోజకవర్గం బిజెపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. రుద్రవరం పోలీస్ స్టేషన్ లో భూమా కిషోర్ రెడ్డి పై కేసు నమోదు కావడంతో శనివారం ఆయన పోలీస్ స్టేషన్ కు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని మందలూరు గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్ తో తనపై అక్రమ కేసు పెట్టించడంతో కేసుకు సంబంధించి మాట్లాడేందుకు పోలీసు స్టేషన్ కు రావడం జరిగిందని తెలిపారు. మందలూరు గ్రామంలో చర్చి ఆవరణంలో తమకు వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కమిటీ సభ్యులు కోరడంతో తన సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాను వారికి సొంత ఖర్చుతో ట్యాంక్ ఏర్పాటు చేయడంతో ఆ ట్యాంక్ పై దాత భూమా కిషోర్ రెడ్డి అని రాయించు కున్నారని అలా రాయించుకోవడమే అది తప్పుగా భావించి మేము చర్చికి చందా ఇస్తే అది పాపమా దానికి ఎమ్మెల్యే నాకు కేసు గిఫ్టుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామానికి చెందిన మహిళా సర్పంచును ఇప్పటివరకు చూడలేదని అలాంటిది ఆ మహిళా సర్పంచును ఒసేయ్ అన్నానని ఇప్పటివరకు ఎమ్మెల్యేనే ఒరేయ్ అనలేదని అలాంటిది ఆ మహిళా సర్పంచులు ఎలా అంటానని ఇంగిత జ్ఞానం లేకుండా దిక్కుమాలిన మన ఎమ్మెల్యే తనపై అక్రమ కేసు పెట్టించడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. మేము అభివృద్ధి చేస్తే చూసి ఓర్వలేవు అసలు నువ్వు మనిషివేనా ప్రజలకు చేసే అభివృద్ధిని అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమన్నారు. గతంలో మీ కుటుంబానికి చెందిన గంగుల ప్రతాపరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో తాను ఆళ్లగడ్డ ఎంపీపీగా ఆళ్లగడ్డ మండలంలో ఎక్కడ అభివృద్ధి పనులు చేపట్టిన అభివృద్ధి ప్రజలకే కదా జరిగేది అని ప్రతాపరెడ్డి ఏనాడు అడ్డుపడలేదని అన్నారు. పోలీసులు కూడా అక్రమ కేసులు పెట్టడం మానుకుంటే మంచిదని దయచేసి పోలీసులు అర్థం చేసుకుంటే మంచిదని తెలిపారు. గతంలో కూడా మంద లూరు గ్రామానికి చెందిన రోడ్డు గుంతలు పూడ్చి అభివృద్ధి పనులు చేపడుతుంటే అభివృద్ధికి అడ్డుగోడలా వ్యవహరిస్తున్న దద్దమ్మ ఎమ్మెల్యేవని మెటీరియల్ ఇవ్వకుండా అడ్డుపడ్డావని తొందరలోనే మళ్లీ రోడ్డు పనులు చేపడతానని నాని (గంగుల బిజేంద్ర రెడ్డి) నీ చేతనైతే అడ్డుపడు చూస్తామని ఎమ్మెల్యేను హెచ్చరించారు. ఆయనతోపాటు సింగం భరత్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## రాజీనామా చేస్తా.. బిజెపికి బాబు మోహన్ షాక్..

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో పోటీ చేయొద్దని నిర్ణయించుకున్నానని ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంఎల్ఏ బాబు మోహన్ అన్నారు. ఎన్నికలు, పార్టీకి, పార్టీ ప్రచారాలకు దూరంగా ఉంటానని బాబు మోహన్ తెలిపారు. అధిష్ఠానం నిర్ణయం మేరకు పార్టీకి కూడా రాజీనామా చేస్తానని తేల్చిచెప్పారు. నా కుమారుడికి టికెట్ ఇస్తున్నట్లు ప్రచారం చేశారు. నా కుమారుడిని నా నుంచి విడదీసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.అర్హులకే టికెట్ ఇవ్వాలని బిజెపి పెద్దలను కోరుతున్నానని చెప్పారు. పార్టీలో తనకు చాలా అవమానాలు జరిగాయన్నారు. ఆత్మాభిమానం దెబ్బతినడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. నాకు, నా కుమారుడికి మధ్య పోటీ సృష్టించారన్నారు. బిజెపి జాబితాలో నా పేరు లేకపోవడంతో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ నా ఫోన్ ఎత్తరు అని బాబూ మోహన్ ఆరోపించారు. తనను కావాలనే పార్టీకి దూరంగా పెట్టారనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

ఆదివారం 29-10-2023

## ఈ శ్రామిక మహిళలకు కూర్చునే హక్కు కూడా లేదా!

కొందరి సమస్యలు ..చూసే వారికి పెద్ద సమస్యగా అనిపించదు. కొన్ని కష్టాలు చూస్తే తెలియదు ..అనుభవిస్తేనే అర్థమవుతుంది. షాపింగ్ మాల్స్‌లో రోజంతా నిల్చుని పనిచేసే శ్రామిక మహిళలు పడే ఇబ్బందులు కూడా అలాంటివే. చిరునవ్వుతో కస్టమర్లకు ఆహ్వానాలు పలుకుతారు. కానీ, ఆ నవ్వుల వెనుక ఎంతటి విషాదం ఉందో తెలిస్తే హృదయాలు బరువెక్కక మానవు. ఇప్పుడు పండగ ల సీజన్ నడుస్తోంది.. దేశమంతా పండుగల సంబరాలే కానీ ఆ మాల్స్‌లో పని చేసే మహిళలకు పండగ పూట కుటుంబంతో కలిసి భోంచేసే అదృష్టం కూడా లేదు. ఇంతకూ వారి సమస్యలేంటో చూద్దాం.. షాపింగ్ మాల్స్, బట్టల షాపులు, పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లలో పనిచేసే మహిళలు ఎప్పుడూ నిల్చునే కనిపిస్తారు. పక్కన కనీసం కూర్చోవడానికి స్టూలుకానీ, కుర్చీ కానీ కనపడదు. ఇవేవీ మనకు పట్టదు. ఉదయం 9 గంటలకు డ్యూటీకి వచ్చింది మొదలు రాత్రి 9 గంటలకు డ్యూటీ దిగేంత వరకు సుమారు 12 గంటల పాటు కంటిన్యూగా నిలబడే ఉండాల్సిన ఉద్యోగం వారిది. మహిళలు షాపింగ్‌మాల్స్‌లో కూర్చునే హక్కును కల్పిస్తూ దేశంలో మొట్టమొదటిసారిగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తెచ్చింది. ఆ తరువాత తమిళనాడు ప్రభుత్వం కూర్చునే హక్కును కల్పిస్తూ చట్టం చేసింది. కేరళ చట్టంలో ప్రతి కార్మికునికి వారానికి ఒకరోజు సెలవుదినంగా ఇవ్వాలని, మహిళా కార్మికులను రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు పని చేయించరాదని పేర్కొన్నది. తప్పనిసరి పరిస్థితులు ఎదురైనప్పుడు ఐదుగురు కార్మికులు ఓ గ్రూపుగా ఉండాలి. అందులో ఇద్దరు మహిళలు ఉండాలి. వారికి తగిన రక్షణ కల్పించాలి. ఇంటి వరకూ రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పబడింది. షాపుల్లో నిలబడి పని చేసే వారికి వారి పని ప్రదేశాలలో కూర్చోవటానికి సౌకర్యం కల్పించాలని స్పష్టంగా చట్టంలో వివరించబడింది. మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఇది హక్కుగా, చట్టంగా లేకపోవడం విచారకరం. తక్షణం ఈ సమస్యపై రెండు ప్రభుత్వాలు చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వందలాది షాపింగ్ మాల్స్, జ్యూవెలరీ మార్టులున్నాయి. వీటిలో వేలాది మంది శ్రమజీవులు ఉపాధికై పని చేస్తున్నారు. వీరికి కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు ఇవ్వటం లేదు. గంటలకొద్దీ నిలబడటం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. అత్యధిక చోట్ల మహిళలకు కూర్చునే సౌకర్యం లేదు. కస్టమర్లు లేనప్పుడు కూడా కూర్చునేందుకు లేదు. ఈ మహిళలకు నిలబడి ఉండటం కారణంగా మూత్రాశయ వ్యాధులు, కాళ్లపై వెరికోస్ వెయిన్స్ (నరాలు ఉబ్బటం) వ్యాధి, వెన్నుపూస, నుదుమునొప్పి వంటి సమస్యలు చిన్న వయసులోనే వస్తున్నాయి. కొన్ని మాల్స్‌లో 10 నిమిషాలు మాత్రమే వాష్‌రూమ్‌కు వెళ్లాలనే నిబంధన ఉంది. బాత్‌రూమ్‌కు వెళ్లిన ప్రతిసారి బయోమెట్రిక్‌లో నమోదు చేయాలి. కార్మికులు లిఫ్ట్ ఎక్కడానికి వీలు లేదు. ఎన్ని సార్లయినా, ఎన్ని అంతస్తులైనా మెట్లపై నడవాల్సిందే. పీరియడ్స్ సమయంలో మహిళల బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. కార్మికులకు భోజనాలు చేయడానికి సౌకర్యాలు లేవు. టాప్‌ఎ÷–లోర్‌లో వాష్‌రూముల దగ్గర భోజనాలు చేస్తుంటారు. వీరికి పని ఎక్కువ, వేతనం తక్కువ. కొనుగోలుదార్లు చూసిన బట్టలు, వస్తువులను సర్దటమే వీరి ప్రధాన పని. రూ.6 వేల నుంచి 14 వేల వరకు వేతనాలు చెల్లిస్తున్నారు. పెద్ద మాల్స్‌లో కనీస వేతనం, ఇఎస్‌ఐ, పిఎఫ్‌లు అమలు చేస్తున్నా పని గంటలు చట్ట ప్రకారం అమలు చేయటం లేదు. కార్మికులకు ప్రోత్సాహకాలు, బోనస్ పేరుతో పోటీ పెంచుతున్నారు. ఒక్కో అంతస్తులో ప్రతి రోజూ 'మంచి ఉద్యోగి' పేరిట ఎంపిక చేస్తారు. ఇందుకోసం అమ్మకాలు పెంచాలంటూ విపరీత మైన టార్చర్ ఉంటుంది. తెలుగు రాష్ట్రాలలో ఎక్కడా 8 గంటల పని విధానం అమలు కావటం లేదు. 10 నుంచి 12 గంటలపాటు కనీసంగా వీరు పని చేయాల్సి వస్తున్నది. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు రోజులో రాక పోకలు కలుపుకుంటే 14 నుంచి 16 గంటలు ఈ పనిలో ఉండాల్సి వస్తున్నది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెలవులు అమలు కావటం లేదు. ఒక్కరోజు సెలవు తీసుకుంటే రెండు రోజుల వేతనాన్ని కత్తిరిస్తున్నారు.కేరళ, తమిళనాడు తరువాత దేశంలో ఎక్కడా ఇది చట్టంగా రూపుదాల్చలేదు. మహిళోద్ధారకులు గా తమను తాము కీర్తించుకునే తెలుగు ముఖ్యమంత్రులకు ఈ సమస్య పట్టడంలేదు. విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, కాకినాడ లాంటి నగరాలలో వీరి సంఖ్య వేలల్లో ఉంటుంది. ఇక, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల సమస్య కూడా తీవ్రమైన అంశంగా ఉంది. తక్షణం వీరి సమస్యలకు పరిష్కారాన్ని చూపించాల్సిన బాధ్యత ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రభుత్వాలపై ఉంది..

## కులం చూడం. మతం చూడం. పార్టీ చూడం ప్రాంతం చూడం తెలుగుదేశం పార్టీ వీర అభిమానికి.. జగనన్న ఆరోగ్యం సురక్ష ధార




పెద్దకడబూరు అక్టోబర్ 27 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండల పరిధిలో దొడ్డి మేకల. గ్రామంలో. జగనన్న ఆరోగ్య సురక్ష దార పేదలందరికీ ఉచిత వైద్యం అందించడం లక్ష్యంగా. పనిచేస్తామని గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు. గజేంద్ర రెడ్డి.. సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు... ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి.. యువనేత ప్రదీప్ రెడ్డి.. రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు పురుషోత్తం రెడ్డి.. మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి... ఆధ్వర్యంలో.. జగనన్న ఆరోగ్య సురక్ష. నిరుపేద కుటుంబాలకు.. 9 రకాల వైద్య పరీక్షలు చేసే అవసరమైన వారికి ఉచితం మందులు పంపిణీ చేశారు..

## అహోబిలేసునికి పసిడి కవచకుండలాలు, కిరీటం అందజేత



కవచకుండలాలు,కిరీటం అందచేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్ :- ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ ఆహోబిలం స్వయంభు నరసింహ స్వామికి స్థానిక ఎమ్మెల్యే గంగుల నాని చేతుల మీదుగా గంగుల కుటుంబానికి ఆప్తులు, సన్నిహితులు బెంగుళూరు వాస్తవ్యులు దిలీప్ కుమార్,రాజ్ కుమార్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి 70 లక్షల విలువ గల బంగారు పూత (గోల్డ్ ప్లేటెడ్) పూసిన కవచ కుండలాలు, కిరీటాన్ని స్వామి వారికి సమర్పించడం జరిగింది. అనంతరం ఆయన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దర్శించుకుని పూజలు చేశారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షులు నాసారి ప్రసాద్ ఉన్నారు

## అనుమతులు లేని ఆస్పత్రులను సీజ్ చేస్తాం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటరమణ

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 28:-జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని, అనుమతులు లేకుంటే సీజ్ చేస్తామని డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వైద్యాధికారులు మూడు బృందాలుగా ఏర్పడి పట్టణ ప్రాంతాలలో మూడు ఆసుపత్రులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పిదప లోపాలు గుర్తించినట్లు వెల్లడైన నేపథ్యంలో సరైన అనుమతులు లేని ఆస్పత్రులను నిర్వహిస్తే సంబంధిత ఆస్పత్రి యాజమాన్యాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీ చేసిన ఆస్పత్రులలో పేషంట్ల నుండి ఫీజులు అధికంగా వసూలు చేయడం, ఆరోగ్యశ్రీ కార్డు అనుమతి వున్నా లేదని చెప్పి ఇబ్బందులకు గురి చేయడం, అనుమతి లేకుండా పిసిపిఎన్డిటి సెంటర్లు రన్ చేయడం లాంటివి గుర్తించి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు. అనుమతులు లేని ఆసుపత్రులు వారం రోజుల్లో చట్ట ప్రకారం అనుమతులు పొందాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు రెండేళ్ల పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని డీఎంహెచ్ ఓ. వివరించారు. అలాగే ఆరోగ్యశ్రీకి సంబంధించి ఆరోగ్య మిత్రలు కూడా పేషంట్లకు సహకరించక, సక్రమంగా పనిచేయకపోతే వారికి కూడా నోటీసులు జారీ చేయడంతో పాటు తగు తీవ్ర కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నుండి రోగులకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ 104 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. అలాగే డీఎంహెచ్వో కార్యాలయం ఫోన్ 9440083104 మరియు ఆరోగ్యశ్రీ సంబంధించి 9642606049 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేషెంట్లు ఎవరికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని... డబ్బు చెల్లించాలని ఆస్పత్రులు ఒత్తిడి తీసుకువస్తే తమకు ఫిర్యాదు చేయాల్సిందిగా ఆయన సూచించారు. అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడితే ఆస్పత్రి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకువెందుకు వెనుకాడే ప్రసక్తే లేదని డిఎంహెచ్ఓ ఆ ప్రకటన స్పష్టం చేశారు.


## కర్నూలు నగరంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవం.



కర్నూలు అక్టోబర్ 28 విభారె న్యూస్.కర్నూలు నగరంలో మహర్షివాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీహనుమాన్ చౌరస్తా నుంచి మహర్షివాల్మీకి విగ్రహందాకర్యాలీరమేష్ నాయుడు కూతురు జెండా ఊపి ప్రారంభించిన అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహం దాకా బయలుదేరి జయంతి ఉత్సవం వారు చూపిన మార్గాన్ని కొనియాడారు ఈకార్యక్రమంలోవాల్మీకినేతలు ధర్మ పేటఅంజి జక్కిరయ్య మురళినా యుడు సుకుమార్ కుంపటికృష్ణయ్య రమేష్ నాయుడురామాంజనేయులుఉల్చాల లక్ష్మణ్ నాయుడు గంగాధర్ కుమార్ తదితర వాల్మీకి నాయకులు మరియు మహిళ లు కార్యకర్తలు అభిమానులు వీరితో పాటు వేల్పులగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### వాల్మీకి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

గోనెగండ్ల అక్టోబర్ 28 విభారె న్యూస్ ప్రతినిధి :-× ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండల పరిధిలోని పుట్టపాశం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని, వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించి మన ప్రియ తమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారు ఆవిష్కరి ంచారు. వాల్మీకి మహర్షి గారి నూతన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయ కులు, కార్య కర్తలు తదిత రులుపాల్గొన్నారు.



## కోసిగి త్రాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం

### అతిత్వరలో బుగేని చెరువుకు త్రాగునీరు ట్రయిల్ రన్

కోసిగి మండల ఇంచార్జ్ శ్రీ పి మురళీమోహన్ రెడ్డి కోసిగి, అక్టోబర్ 28 (విభారె న్యూస్) గతంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మండల కేంద్రము కోసిగిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం దిశలో పులికనుమ రిజర్వాయర్ నుంచి బుగేని చెరువు నుంచి త్రాగునీరు అందించే విధంగా ఇప్పటికే 40 లక్షల సొంత నిధులతో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి 16 ఎకారాల విస్తీర్ణంలో చెరువును శుభ్రపరిచి,నీటిని నిల్వపరిచి శుద్ధిచేసి అందివ్వడం జరుగుతుందని కోసిగి మండల ఇంచార్జ్ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఐరనగల్లు శ్రీనివాసరెడ్డి బెట్టనగౌడ్,పి ఈరన్న,యన్ నాగరాజు,బసిరెడ్డి దొడ్డి నర్సన్న,నరసింహులు గౌడ్, బుళ్ళి నరసింహులుతో పైపులైన్ల పనులను అడిగి తెలుసుకుంటూ, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ కు సూచించారు.పులికనుమ రిజర్వాయర్ నుంచి నాకన్న చెరువు వరకు పైపులైన్ల పనులు పూర్తి కావడం జరిగిందని,అతిత్వరలోనే బుగేని చెరువుకు ట్రయిల్ రన్ ద్వారా నీటిని తోడించడం జరుగుతుందని ఆయన తెలిపారు.




## పుట్టాలమ్మ ఆలయం తలుపులు మూసివేత



ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్:- చంద్రగ్రహణం సందర్భంగా శనివారం సాయంత్రం మండలంలోని ఆర్ కృష్ణాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ రామ తీర్థం పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ మరియు ఈవో ఆదేశాల మేరకు తలుపులు మూసివేసినట్లు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడు తూ చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేసామని ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయంలో సంప్రోక్షణ అనంతరం భక్తుల దర్శనానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఎగువ అహోబిలంలో పవిత్రోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల



ఆలయం నుండి బయటకు వస్తున్న మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్ :- ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం స్వయంభువు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సన్నిధి జరిగిన పవిత్రోత్సవాలలో నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను వేదమంతులతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి (వాసు), కె డి సి సి బ్యాంక్ డైరెక్టర్ నసారి వెంకటేశ్వర్లు, సామర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మంత్రాలయం , అక్టోబర్,28,( విభారే న్యూస్ ):మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ పూజారి వీరేష్ (33) శుక్రవారం గుండె పోటు తో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. మృతుడికి వైఎస్సార్ బీమా పథకంనమోదుకావడంతోలక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. శనివారం రాంపురం రెడ్డిసోదరులఆదేశాలమేరకుశేఖర్ స్వామి, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద రూ 10 వేల నగదును అందజేశారు. మిగతా నగదును నామినీ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహాకారంతో మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు.

## 220 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్ :- 7 వ సచివాలయం పరిధిలోని 11,12 వ వార్డ్ లబ్ది దారులైన అక్క, చెల్లెమ్మలకు దాదాపు 220 మంది లబ్దిదారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని గొప్ప కార్యక్రమాన్ని మన వైఎస్సార్సీపీ ప్రభుత్వం మన జగన్మోహన్ రెడ్డి నాయకత్వములో జరిగిందన్నారు. అక్క చెల్లెమ్మలను సి ఎం ను, ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి ని ఆశీర్వదించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్సీపీ నే పట్టం కడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదాస్, టిపిఓ పవన్, కుళ్ళయప్ప,వాలంటీర్లు, పెద్ద సంఖ్య లో లబ్దిదారులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి..

## – ఎపి గవర్నమెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ జల్లా సుదర్శన రెడ్డి,జిల్లా ఎస్పీ



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్.6 జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.దర్యాప్తులు వేగవంతం చేయాలి.కేసుల పురోగతిలో శ్రద్ధ కనబరచాలి.శిక్షల శాతం పెరిగేలా శ్రమిద్దాం. తీవ్రమైన కేసులలో నేరస్థులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలి.పెండింగ్ కేసులు తగ్గించేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,పోలీసు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎపి గవర్నమెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ జల్లా సుదర్శన రెడ్డి,జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ లు అన్నారు.ఈ సంధర్భంగా శనివారం కర్నూలు,గౌరీ గోపాల్ హాస్పిటల్ దగ్గర ఉన్న సన్స్యా ఫ్రైడ్ ఫంక్షన్ లో కర్నూలు,నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి మొత్తం 6 జిల్లాల పబ్లి ప్రాసిక్యూటర్లతో కర్నూలు ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిలాల్లో పోలీసు స్టేషన్ లలో నమోదైన అన్ని రకాల కేసులలో దర్యాప్తు మొదలు పెట్టినప్పటి నుండి ఆ కేసులు పూర్తి అయ్యేంతవరకు కోర్టులలో వచ్చే పలు విషయాల సమస్యల పై చర్చించారు. పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టు ట్రయల్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను దర్యాప్తు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపి గవర్నమెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ జల్లా సుదర్శన రెడ్డి మాట్లాడారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎప్పుడైనా పోలీసు అధికారులకు సహకరిస్తారన్నారు. పోలీసు అధికారులు వారి సేవలను వినియోగించుకోవచ్చన్నారు.పోలీసు అధికారులు దర్యాప్తులు బాగా చేయాలన్నారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టులలో బాగా పని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు అధికారులు నిరంతరం పెండింగ్ లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించాలన్నారు. కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.నిబద్ధత, సమన్వయంతో పనిచేసి శిక్షల శాతం పెంచే విధంగా శ్రమించాలన్నారు.న్యాయ వ్యవస్థ ,పోలీసు శాఖ సమన్వయంతోనే బాధితులకు సత్వర న్యాయం చేకూరుతుందని, తద్వారానే ప్రజలకు ఇరువ్యవస్థల పై నమ్మకం కలుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మాట్లాడుతూ...శిక్షల శాతం పెరిగినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు.జిల్లాలో నమోదైన కేసులలో దర్యాప్తులు, చార్జీషీట్లు ఫైల్ చేసేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లను అమలు పరచుట,కోర్టు నందు సీడీ ఫైల్స్ దాఖలు పర్చడం, కోర్టు వాయిదాలకు సరియైన సమయములో సాక్ష్యులను కోర్టు ఎదుట హాజరపరచుట,సాక్షులకు ముందే బ్రీఫింగ్ చేయడం తదితర విషయాలపై ఖచ్చితంగా పోలీసు అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ల తో సలహాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, పిల్లల పై జరుగుచున్న నేరాల పై మరియు ముఖ్యమైన కేసుల ట్రయల్ సమయంలో ఆయా కోర్టు పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ లను సంప్రదించి ఛార్జ్ షీట్లు, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లు సత్వరమే అందించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. పోలీసు అధికారులు బాధితుల నుండి స్టేట్ మెంట్ రికార్డులు చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీవ్రమైన కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటేనే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఎప్పుడైతే నేరం చేసిన వారికి సరైన శిక్ష పడుతుందో అప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తద్వారా ప్రజలకు పోలీసులపై, న్యాయస్థానం పై నమ్మకం కలుగుతుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ కేసులు వీగిపోరాదన్నారు. భాదితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఆ దిశగా దర్యాప్తులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని శిక్షల శాతం పెరిగేందుకు పోలీసు అధికారులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కృషి చేయాలన్నారు.కోర్ట్ ట్రయల్ ప్రతి దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు పోలీసు అధికారులు సమన్వయంతో స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ చేస్తూ కేసుల్లో శిక్షలు పడే శాతాన్ని పెంచాలన్నారు.కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే సిసి, పి ఆర్ సి నంబర్స్ తీసుకోవాలని, సమన్లు సకాలంలో సాక్షులకు అందించాలని, సాక్షులను సమయానికి కోర్టులో హాజరుపరచాలని, సంబంధిత పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో సత్సంబంధాలు కొనసాగించి ఆయా కేసులలో నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, కర్నూలు జిల్లా డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అజకల్, కడప జిల్లా డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఖదిరున్నీస్సా , అనంతపురం జిల్లా డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రామనాయక్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, కర్నూలు పట్టణ డిఎస్పీ విజయ శేఖర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు మానిటరింగ్ సిఐ రామయ్య నాయుడు, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు టు టౌన్ సిఐ శ్రీనివాసులు, కర్నూలు త్రీ టౌన్ సిఐ మురళీధర్ రెడ్డి, కర్నూలు ఒకటవ పట్టణ సిఐ నాగశేఖర్ పాల్గొన్నారు.

# పదవులకు వన్నె తెస్తున్న మల్లిఖార్జున ఖర్గే



కొనియాడిన ఏ.పీ.పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణమూర్తి..

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 విభారె న్యూస్.విద్యార్థి నాయకుడిగా,కార్మికనాయకుడిగా, విద్యావేత్తగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి 1969 లో కాంగ్రెస్ పార్టీలో చేరి అనతి కాలంలోనే రాష్ట్ర శాసన సభ్యునిగా,రాష్ట్ర మంత్రిగా,కర్ణాటకలో పార్టీని ముందుండి అధికారంలోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సందర్భాన్ని బట్టి రాజకీయ చతురతను ప్రదర్శించే ఉత్తమ నాయకునిగా,మతోన్మాద పార్టీల కుయుక్తులు చిత్తు చేస్తూ యువతరానికి స్ఫూర్తి నిస్తూ,బహుజన వర్గానికి చెందిన దామోదరం సంజీవయ్య తరువాత ఏఐసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న మల్లిఖార్జున ఖర్గే కి హృదయపూర్వక అభినందనలు. దామోదరం రాధాకృష్ణమూర్తి ఏ.పీ. పి. సీ.సీ.ప్రధాన కార్యదర్శి

# ఓబీసీలబలోపేతానికి కృషి చేస్తా..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:– అక్టోబర్ 28 బిజెపి నంద్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పనిచేస్తున్న డోన్ రాఘవేంద్ర చారికి తను పార్టీలో చేస్తున్న సేవలను గుర్తించి ఓబీసీ మోర్చా జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా అదనపు బాధ్యతలు బిజెపి పార్టీ పెద్దలు తనకు అప్పజెప్పడం చాలా సంతోషకరమ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో తను చేస్తున్న సేవలను గుర్తించి నాకు అదనపు బాధ్యతలు అప్పచెప్పడం పార్టీ నా పై పెట్టుకున్న నమ్మకాన్నిఏనాడు వమ్ము చేయనని అలాగే నాకు ఈబాధ్యతలుఅప్పజెప్పినరాష్ట్రబిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్న, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు, నంద్యాల జిల్లాఅధ్యక్షురాలు బైరెడ్డి శబరి, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిలకు నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

# వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.

ఎమ్మిగనూరు అక్టోబర్ 28 విభారె న్యూస్.వాల్మీకి మహర్షి వారి జయంతి పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా గ్రామిణ సోదర సోదరీమణులం దరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,వాల్మీకి సోదరులు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ,ఇన్ చార్జ్ లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..






విభారేన్యూస్ డోన్మాప్రతినిధి :–అక్టోబర్28 మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం, డోన్మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.కుల్లాయప్ప అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కమిషనర్ వెంకటరామిరెడ్డి గారికి డిమాండ్లతో కూడిన మెమొరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను చివరి సంవత్సరం దసరా కానుక పేరుతోనైనా ప్రభుత్వం అమలు చేస్తుందని,ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తుందని లేదా సమాన పనికి సమాన వేతనం అయినా ప్రకటిస్తుందని కార్మికులు ఎదురు^ాశారని అయితే కార్మికుల ఆశలను ఈ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 2024 ఎన్నికలకు ముందు అయినా అమలు చేయకుండా గత టిడిపి ప్రభుత్వం లాగే ఇప్పటి వైసీపీ ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ కార్మికులకు శఠగోపం పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కొరకు గత నాలుగు సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.కావున ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని అందులో భాగంగా నవంబర్ 19 మరియు 20వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద వంటా – వార్పు కార్యక్రమాలు,డిసెంబర్ 7, 8, 9వ తేదీలలో రాష్ట్ర కేంద్రం విజయవాడలో సామూహిక దీక్షలకు పిలుపునిచ్చింది అన్నారు.అప్పటికీ ఈ ప్రభుత్వం కళ్లు తెరవకుంటే అక్కడే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెపై రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకటిస్తుందని కనుక రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులను జయప్రదం చేస్తూ ఈ మొండి ప్రభుత్వంపై అమీతుమీ తేల్చుకోవడానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోవిందు,దేవదానం,ఏసు,ఆవుల య్య,నాగరాజు,రావ ాంజి,వెంకటలక్ష్మమ్మ,అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మానవజాతికి సన్మార్గాన్ని చూపిన మహనీయుడు వాల్మీకి మహర్షి.

**-వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించిన టిడిపి నేతలు.**

**-ఎమ్మిగనూరులో వాల్మీకులకు భవనం నిర్మించకపోవడం విచారకరం.**



ఎమ్మిగనూరు అక్టోబర్ 28 విభారె న్యూస్.మాజీ కేంద్రమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం టిడిపి నేతలు ఎమ్మిగనూరు పట్టణంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాం ^.ముందుగా టిడిపి నేతలు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... రామాయణాన్ని మధుర కావ్యంగా మలచి మానవజాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడని కొనియాడారు.వయోజన విద్యతో దేనినైనా సాధించవచ్చు అని చాటి చెప్పిన గొప్ప దార్శనికుడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు.వాల్మీకుల కోరిక మేరకు నియోజకవర్గ కేంద్రంలో వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సంకల్పించి సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వాల్మీకులకు సంక్షేమ భవనం లేకపోవడం విచారకరమన్నారు. జగన్ సర్కారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొని గాలికి వదిలేస్తున్నారని ఆవేదన చెందారు. వాల్మీకులకు రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆం.ప్ర. రాష్ట్ర సగర (ఉప్పర)ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు కె. తిమ్మాపురం బోయ కురుమన్న, బోయ చిన్న హనుమంతు, కురువ వీరేష్, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల బోయ నాగరాజు, బోయ నడువులయ్య, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె. యం.డి. అబ్దుల్ జబ్బర్, ఆఫ్ఘాన్ వలిభాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, యస్. సాల్మన్, వివిధ సంఘాల వాల్మీకి నేతలు, వాల్మీకి విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి.



ఎమ్మిగనూరు అక్టోబర్ 28 విభారె న్యూస్.స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో టిడిపి పార్టీ జెండావిష్కరణ గావించి టిడిపి వ్యవస్థాపకులు కీ శే ఎన్ టి ఆర్, కీ శే బి వి మోహన్ రెడ్డిల చిత్రపటానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, తెలుగు యువత,ఎన్ టీ ఆర్,బాలకృష్ణ అభిమానులు, టి ఎన్ ఎస్ ఎఫ్ సభ్యులు,ఐటిడిపి సభ్యులు తదితరులతో కలిసి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు.

# వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి. వి జయ నాగేశ్వరరెడ్డి.



ఎమ్మిగనూరు అక్టోబర్ 28 విభారె న్యూస్.వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో గల వాల్మీకి మహర్షి విగ్రహానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి నాయకులతో కలిసి పూలమాల సమర్పించి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి. వి. జయనాగేశ్వర రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.

ఎమ్మిగనూరు అక్టోబర్ 28 విభారె న్యూస్.ఎమ్మిగనూరు పట్టణంలో 23వ వార్డురిలయన్స్ ట్రెండ్స్ పక్కన 25లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ,పట్టణంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సచివాలయం వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న వారికి తప్పకుండా ప్రభుత్వం పథకాలు అందిరికి అందే విధంగా చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు,వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, కమిషనర్,డిఈఈ, కౌన్సిలర్లు,ఇన్ చార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి వైఫల్యాలు ప్రజలకు తెలియజేసి ప్రజలలో మమేకమై పని చేయాలి

**వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలి**





పెద్దకడుబూరు అక్టోబర్ 27 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలం ఓం నగర్ లో నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి నియోజకవర్గం లో ప్రతి పోలింగ్ బూత్ ఇంచార్జి, యూనిట్ ఇంచార్జి, క్లస్టర్ ఇంచార్జిలు వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అన్యాయాలపై ప్రజలకు తెలియజేయాలని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం పెద్దకడబూరు మండలం ఓంనగర్ ఆశ్రమం దగ్గర మండల కన్వీనర్ బసల దొడ్డి ఈరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలకుర్తి తిక్కారెడ్డి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి తెలియజేయాలని ప్రతి కార్యకర్త ప్రజల్లో మమేకమై పనిచేయాలని వారు పిలుపునిచ్చారు వైసీపీ ప్రభుత్వంలో వర్షాలు, కరెంటు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే కనీసం వాళ్ళని ఆదుకోవాలని ఆలోచన కూడా లేకుండా వైసిపి నేతలు ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టడం, దౌర్జన్యాలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు రానున్న ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఈ రోజు నుంచి కష్టపడి పనిచేయాలని పాలకుర్తి తిక్కారెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి పన్నాగా నాగసేన స్వామి, లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్న బసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, చావిడి వెంకటేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, కోసిగి మాజీ జెడ్పిటిసి సభ్యులు తొవి రామకృష్ణ, అశోక్ రెడ్డి, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, వీరారెడ్డి, పంపాపతి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమార్ సాబ్, టిప్పు సుల్తాన్, చిన్న బొంపల్లి మాజీసర్పంచ్‌నరసింహులు, ఆర్ టి ఎస్ కన్వీనర్ దశరధి రాముడు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, మారెప్ప, యోబు, బొగ్గుల నరసన్న, రాజబాబు, ఉరుకుంద సర్పంచ్ సురేంద్ర, సుజ్ఞాన్నాం, ఎరిగేరి వీరేష్, బెలగల్ సర్పంచ్ రామయ్య, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ్, బాపురం వెంకటరెడ్డి, వీరేష్ గౌడ్, మాలపల్లి చంద్ర, నాలుగు మండలాలు అన్ని గ్రామాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ఇజ్రాయిల్,పాలస్టీనా యుద్ధంలో
కత్తి కంటే కలం గొప్పది
అనే ఆలోచనఈ చిన్నారిది
నేటి ప్రపంచంలో యుద్ధాలు దౌర్జన్యాలూ
ఒక్క నవ్వునీ పూయించలేవు
ఒక్క పువ్వునీ పరిమళించనీవు
పుస్తకాలూ అక్షరాలూ అక్కున ఉంటే
అనంతమైన ధైర్యాన్నిస్తాయి...
మనిషిని మనిషిలా ఎదగనిస్తాయి, వెలుగునిస్తాయి!
బానిస బ్రతుకు కట్లు తెంచుకోవటానికి
కత్తిలాంటి ఆయుధం చదువొక్కటే.
గడ్డిపోచలు మాత్రమే నీటిపై తేలియాడుతుంటాయి.
ముత్యాలుకావాలంటే నీటి లోపలికి మునగక తప్పదు.
ఏదైనానీవు చేయగలను అనుకుంటే
చేయగలవు, చేయలేను అనుకుంటే చేయలేవు.
మన నమ్మకంలోని నాణ్యతే ..
మనకు నాణ్యమైన జీవితాన్ని ఇస్తుంది.
(తమఇంటిపైబాంబులుపడుతున్నప్పుడుతన పుస్తకాలను తీసుకొని పరుగు పెడుతున్న పాలస్తీనా బాలిక).

## మానవజాతికి సన్మార్గాన్ని చూపిన మహనీయుడు వాల్మీకి మహర్షివాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించిన వైయసార్ సిపి నేతలు



పెద్దకడుబూరు అక్టోబర్ 27 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ సిపి నేతలు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రామాయణాన్ని మధుర కావ్యంగా మలచి మానవజాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడని కొనియాడారు. వయోజన విద్యతో దేనినైనా సాధించవచ్చు అని చాటి చెప్పిన గొప్ప దార్శనికుడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. వాల్మీకుల కోరిక మేరకు మండల కేంద్రంలో.. వాల్మీకి మహర్షి కాంస్య వాల్మీకీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్యకర్తలు విజేయేంద్రరెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, లింగన్న, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను చెల్లించండి

పెద్దకడుబూరు అక్టోబర్ 27విభారెన్యూస్) పెద్దకడుబూరు మండలంలోకలుకుంటగ్రామంలోశుక్రవారంపెద్దకడబూరు మండలంలో ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కల్లుకుంట జెడ్పీ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను విడుదల చేయాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మంది ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు ఎనిమిది వందల కోట్లు తక్షణం చెల్లించాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నరాజు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తోటి ఉపాద్యాయులు పాల్గొన్నారు



# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 28-ఇండియన్ రెడ్ క్రాస్,విజయ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో రక్త దాన శిబిరంలో 220 మందికి పైగా రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎస్పీ గారి సూచన మేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల వారి సౌజన్యంతో ", రక్తదాన శిభిరం ఏర్పాటు చేసారు.రక్త దానం చెయ్యండి, చేపించండి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం కాపాడండి అని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ తలసేమియాతో బాదపడుచున్న 80 మంది వీరి వద్ద రిజిస్టర్ కాబడి ఉన్నారని వారికి ప్రతి నెలకు 160 బ్లడ్ బ్యాగ్స్ ఇవ్వవలసి ఉంటుదన్నారు. మన దేశంలో రక్తపు నిల్వల కొరత ఉందని, మనం దానం చేసే ప్రతి ఒక్క "రక్తపు బిందువు" మరొకరికి ప్రాణం పోసే "అమృత బింధువు" అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లు అందించడం జరిగిందన్నారు, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యటం మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.వెంకట రాముడు ,ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ జి.చంద్రబాబు , ఎఆర్ డిఎస్పి రంగముని ,నంద్యాల సబ్ డివిజన్ సీఐ లు , ఆర్మ్డ్ రిజర్వ్ ,మరియు లు,ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల చైర్మన్ దస్తగిరి , వైస్ చైర్మన్ మారుతి కుమార్ , జిల్లా కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా , బ్యాంక్ వారు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన వారందరినీ జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

# శ్రీరాముని ఆదర్శాలు అనుసరణీయం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 28:-వాల్మీకి రచనలను ఆకలింపు చేసుకుని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబ్బునిసా, డిఆర్ఓ పుల్లయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎంపి. పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆదికవి రామాయణాన్ని రచించిన శ్రీ వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని ఆకాంక్షించారు. 24 వేల శ్లోకాలతో రామాయణాన్ని అద్భుతంగా రచించి సమస్త మానవాళికి ఆదర్శనీయులయ్యారన్నారు.ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మాట్లాడుతూ హిందువులకు ఆరాధ్య గ్రంథమైన రామాయణాన్ని రచించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి అని కొనియాడారు. జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకుంటుందన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల పద్యాలను సంస్కృతంలో రచించి ఆయన ఆనాడే ఆదికవిగా పేరుపొందారున్నారు. వాల్మీకి రామాయణం లోని శ్రీరాముని ఆదర్శాలను ఆచరణంగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని డిఆర్ఓ ఆకాంక్షించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన : ఎంపీ. ఎమ్మెల్సీ. ఛైర్ పర్సన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 28. – జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన లభించిందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష. ఛైర్ పర్సన్ మాబున్నిసా అన్నారు. శనివారం నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష. ఛైర్ పర్సన్ మాబున్నిసా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి . కౌన్సిలర్లు సందర్శించారు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్ ఐసిడిఎస్ శిబిరం. కేస్ షీట్ కౌంటర్. ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్. మందుల పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. అనంతరం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పేదలకు పక్కాగా నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని అన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే ఉన్నతమైన ఆశయంతో దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేద వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం. 4 వార్డు కౌన్సిలర్ తబ్రెజ్. సచివాలయ హెల్త్ సెక్రటరీలు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోండి

మంత్రాలయం, అక్టోబర్,28,( విభారే న్యూస్ ):మంత్రాలయం నియోజకవర్గంలో 2023 జనవరి నాటికి 18 ఏళ్ల వయస్సు నిండి ఓటరుగా నమోదు చేసుకోని యువత డిసెంబర్ 9వ తేదిల్లోగా మరియు 2024 ఏప్రిల్ 1 లేదా జూలై 1 నాటికి 18 ఏళ్లు వయస్సు నిండే యువత దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వైసీపీ నేతలు మీ ప్రాంతాల్లో ఓటుహక్కు నమోదు కానీ యువతను గుర్తించి ఓటరు నమోదుకు దరఖాస్తు చేయించాలన్నారు.

## మాట నిలుపుకున్న రాంపురం రెడ్డి సోదరులు



మంత్రాలయం, అక్టోబర్,28, (విభారే న్యూస్ )మంత్రాలయం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయబోయే వాల్మీకి విగ్రహా ఏర్పాటు కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి,ఎమ్మెల్యేవై.బాలనాగిరెడ్డి గతంలోవాల్మీకి సోదరులకు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ 1.46 లక్షల నగదును టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయం లో వాల్మీకి నేత డి. సి. తిమ్మప్ప మామ, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర కు అందించారు.

## నంద్యాలలో పి. ఎం. జే. జ్యువెల్స్ షోరూమ్ ముఖ్య అతిధులుగా హాజరైన ఎంపీ ఎమ్మెల్యే.



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 28:-: దక్షిణ భారతదేశమంతా ఎంతగానో ఇష్టపడే ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలో తమ నూతన షోరూమ్ ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల ఎంపీ.పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే . శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, నంద్యాల ఎస్పీ . రఘువీరారెడ్డి విజయ్‌కుమార్, నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా హాజరయ్యారు. ఈ స్టోర్ వేదికగా అక్టోబరు 28 నుండి అక్టోబర్ 31వ వరకు ప్రత్యేకంగా రూపొందించిన విస్తృత శ్రేణి వివాహ ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. పీఎంజే సేవలను మరింత విస్తృత పరచడానికి ఈ నూతన స్టోర్ ను దక్షిణ భారత్ లో పీఎంజే ఆధ్వర్యంలోని 31వ స్టోర్ గా ప్రారంభించారు. నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.., "నంద్యాలలో పిఎంజె జ్యువెల్స్ తమ సేవలు ప్రారంభించడం ఈ ప్రాంతానికి పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనమని అన్నారు .నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ., "నంద్యాలకు చెందిన ఆభరణాల ఔత్సాహికగా ఈ మహత్తర కార్యక్రమంలో నేను భాగం కావడం ఆనందంగా ఉందని అన్నారు. నంద్యాలలోని ఈ కొత్త షోరూమ్ తన నిబద్ధతను కొనసాగిస్తుందని పీఎంజే జ్యువెల్స్ బిజినెస్ హెడ్ శ్రీ రామ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు..ఈ స్టోర్ లో సాంప్రదాయ, సమకాలీన, బెస్పోక్ . ఇందులో ఆకర్షణీయమైన వజ్రాలు, బంగారం, అత్యంత విలువైన రత్నాభరణాలు ఉన్నాయి ., ఇక్కడి కలెక్షన్స్ సంప్రదాయం ఆవిష్కరణకు అద్దం పడుతున్నాయని ఫ్యాషన్ ఔత్సాహికులు పేర్కొంటున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**